నవభూమి
జిల్లా అనుబంధం
22 అక్టోబర్,2024 మంగళవారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in



# ‘దీపం’తో దీపావళి!

**31 నుంచే ఉచిత గ్యాస్ సిలిండర్లు..**
**24 నుంచి బుకింగ్‌కు ఏర్పాట్లు**
**‘సూపర్ 6’ హామీల అమలుకు శ్రీకారం**
**అర్హులందరికీ పథకం అందేలా చర్యలు**

**అమరావతి-నవభూమి:** ‘సూపర్ సిక్స్’లో తొలి హామీ అమలుకు ముహూర్తం కుదిరింది. దీపావళి కానుకగా పేదల వంటిళ్లలో ‘దీపం’ వెలిగించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. అర్హులైన వారికి ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకాన్ని దీపావళి నుంచి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇదివరకే ప్రకటించారు. ఈ పథకం అమలు, విధివిధానాలపై సోమవారం సచివాలయంలో పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందూస్థాన్ పెట్రోలియం ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లను ఈనెల 24 నుంచే బుకింగ్ చేసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈనెల 31న దీపావళి పండుగ రోజున లబ్ధిదారులకు పంపిణీ ప్రారంభిస్తామన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో సిలిండర్ ధరను చెల్లించాల్సి ఉంటుంది. అందులో కేంద్ర ప్రభుత్వం తన రాయితీ రూ.25ను లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుంది. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల్లోనే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. వెరసి... వారికి సిలిండర్ పూర్తి ఉచితంగా లభిస్తుంది. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని పారదర్శకంగా వర్తింపజేయాలని, విమర్శలు లేకుండా చూడాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

**‘సూపర్ సిక్స్’ హామీ...**

మహిళలకు ఇంటిఖర్చులు తగ్గించేందుకు ఉమ్మడిరాష్ట్రంలో ‘దీపం’ పథకం అమలులోకి తెచ్చామని, ఇప్పుడు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. “దీపం పథకం దీపావళి పండుగకు ఇళ్లల్లో వెలుగులు తెస్తుంది. వంట గ్యాస్ కోసం ఖర్చు చేసే డబ్బులను గృహిణులు ఇతర అవసరాలకు వాడుకోవచ్చు. అందుకే ఆర్థిక సమస్యలున్నా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టాం” అని ముఖ్యమంత్రి తెలిపారు. అంతకుముందు.. ఈ పథకం అమలుకు తీసుకున్న చర్యలపై పౌరసరఫరాల శాఖ కార్యదర్శి జి.వీరపాండియన్ ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి 4నెలలకు ఒకటి చొప్పున ఉచిత సిలిండర్ తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. “ప్రస్తుతం సిలిండర్ ధర రూ.876. కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.25పోనూ.. మిగిలిన రూ.851 పూర్తి రాయితీతో ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు తీసుకోవచ్చు. ఈ పథకంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా రూ.2,684 కోట్ల భారం పడుతుంది” అని వివరించారు.

# నేడు నందవరంలో ప్రజా దర్బార్

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 24 (నవభూమి):** నందవరం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కారానికి మంగళవారం ప్రజా దర్బార్ కార్యక్రమం ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు.



ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నందవరం మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు సమస్యలు ఉంటే అర్జీల రూపంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, దృష్టికి వ్యక్తిగత సామాజిక అన్ని విభాగాల సమస్యలను ప్రజా దర్బార్ లో పరిష్కరించుకోగలరని తెలుగు దేశం పార్టీ కార్యాలయం తెలిపింది. మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వినతులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

# బ్లాక్ మార్కెటింగ్‌ను పూర్తిగా నిరోధించండి

**ఉచిత ఇసుకపై సమీక్షలో కీలక నిర్ణయాలు**

**అమరావతి-నవభూమి:** ఉచిత ఇసుక దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, బ్లాక్ మార్కెటింగ్‌ను పూర్తిగా నిరోధించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించకుండా ప్రత్యేక టీమ్‌లతో నిరంతర నిఘా, పర్యవేక్షణ సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్రాష్ట్ర అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని, సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. సోమవారం సచివాలయంలో ఉచిత ఇసుక పాలసీ అమలుపై ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. నిర్వహణ, రవాణా చార్జీల భారం తగ్గించేందుకు సాధ్యమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తాను చెప్పినట్లుగా ఇసుకపై సీనరేజీ ఫీజు రద్దు చేయాలన్నారు. ప్రస్తుతం టన్ను ఇసుకపై 88 రూపాయల సీనరేజీ వసూలు చేస్తున్నారు. 20 టన్నుల లారీకి 1,760 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఉచితంగా ఇచ్చే ఇసుకకు సీనరేజీని మినహాయింపునిస్తూ త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని గనుల శాఖ అధికారులు నివేదించారు. ఈ సందర్భంగా జీఎస్టీ మినహాయింపుపై సీఎం ఆరా తీశారు. జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం ద్వారానే ఇసుకపై జీఎస్టీని మినహాయించగలమని అధికారులు నివేదించారు. ‘రాష్ట్రం తనకు తానుగా జీఎస్టీని మినహాయించలేదు. ఇసుకను జీఎస్టీలో 2505 కోడ్ కింద నమోదు చేశారు. నిర్మాణ రంగానికి ఇచ్చే ఇసుకపై 5 శాతం జీఎస్టీ ఉంటుంది. దీన్ని మినహాయించలేరు. అలాగే ఇసుక అమ్మకాలపై 18 శాతం జీఎస్టీ ఉంది. దాన్ని మినహాయించాలంటే కేంద్ర జీఎస్టీ కౌన్సిల్‌లోనే నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్రస్థాయిలో నిర్ణయం తీసుకోవడం కుదరదు. కావాలంటే ఉచిత ఇసుక లబ్ధిదారులు చెల్లించిన జీఎస్టీని ప్రభుత్వం తిరిగి వారికి రీయింబర్స్‌మెంట్ చేయవచ్చు. అది కూడా సాంకేతికంగా సంక్లిష్టమైనది. జీఎస్టీ మినహాయింపు అనేది కేవలం ఒకటి రెండు రాష్ట్రాల కోసం కాకుండా జాతీయ స్థాయిలో అమలయ్యేలా నిర్ణయించాలి. కాబట్టి ముందు ఈ విషయాన్ని జీఎస్టీ కౌన్సిల్‌కు నివేదించాలి’ అని ఓ అధికారి ప్రతిపాదించినట్లు తెలిసింది. ఈ విషయంపై కేంద్రంతో మాట్లాడుదామని సీఎం చెప్పినట్లు తెలిసింది. ప్రైవేటు ఏజెన్సీల ద్వారా ఇసుక సరఫరాపై అధ్యయనం చేయాలని గనుల శాఖను సీఎం ఆదేశించారు.

**ఆ జిల్లాల్లో ప్రైవేట్ స్టాక్‌యార్డ్‌లు**

ఇసుక రీచ్, స్టాక్‌యార్డులు అందుబాటులో లేని జిల్లాల్లో ప్రత్యేక చర్యలతో ఇసుక లభ్యత తీసుకురావాలని సర్కారు భావిస్తోంది. ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు మినరల్ డీలర్ లైసెన్సు(ఎండీఎల్) ఇచ్చి వారితో ఇసుక అందించే ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు చర్చకొచ్చాయి. వీటిని కూడా పరిశీలన చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. విశాఖపట్నం, అనకాపల్లి, తిరుపతి, నంద్యాల, ప్రకాశం, ఏలూరు తదితర జిల్లాల పరిధిలో ఇలాంటి విధానం చేపట్టే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లో ప్రైవేటు వ్యక్తులు ఇసుక స్టాక్‌యార్డులను తెరిచి తక్కువ ధరకే ఇసుక అమ్మకాలు చేపట్టేలా విధానం తీసుకురావాలన్నది ఈ ప్రతిపాదన సారాంశం.

వ్యక్తిగత అవసరాలకే ట్రాక్టర్ ఇసుక

# మచిలీపట్నం మెడికల్ కాలేజీకి.. పింగళి వెంకయ్య పేరు

- మచిలీపట్నం మెడికల్ కాలేజీకి..పింగళి వెంకయ్య పేరు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం

**అమరావతి-నవభూమి:** రాష్ట్రంలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలకు కూటమి ప్రభుత్వం ప్రముఖుల పేర్లు పెట్టేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా మచిలీపట్నం మెడికల్ కాలేజీకి పింగళి వెంకయ్య పేరు పెడుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు సోమవారం ఉత్తర్వులిచ్చారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీకి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య పేరు పెట్టాలని వైసీపీ ప్రభుత్వ హయంలోనే విజ్ఞప్తులు వచ్చాయి. కానీ జగన్ సర్కార్ పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర్ణయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. పింగళి వెంకయ్య పేరును నిర్ణయించిన సీఎం చంద్రబాబు, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.



# సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించం

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల :** ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకుని, వ్రాతపూర్వకమైన అర్జీలను అందజేశారు. వారి సమస్యలను విని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరితగతన అర్జీలను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. భువివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి పలు సమస్యలపై 39 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామన్నారు. మహిళ సంబంధిత ఫిర్యాదులపై పోలీసు అధికారులు వేగంగా స్పందించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చే పిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, సహృదయ భావనతో ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ పి.జగదీష్ నాయక్, సిఐ యు.శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సీఎం సహాయనిధి

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**బాపట్ల–నవభూమి:** అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెం గ్రామానికి చెందిన మంతెన లక్ష్మీ ప్రసన్నకి ఎల్.ఓ.సి రూ.8,00,000,కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన తాండ్ర సాయి శ్రీరామకృష్ణకి రూ.2,42,109, కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన యనుకుల మురళి కృష్ణ రెడ్డికి రూ.1,75,178, బాపట్ల మండలం ఈస్ట్ బాపట్లకి చెందిన జంపని శివ ప్రసాద్ కి రూ.40,000, కర్లపాలెం మండలం నల్లమోతువారి పాలెంకి చెందిన గ్రంధి వెంకటరమణకి రూ.37,378, బాపట్ల పట్టణం వివేకానంద కాలనీకి చెందిన దుడ్డు రమేష్ కి రూ.20,000 మొత్తం కలిపి రూ.13,14,645ల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు



# 2024 డీఎస్సీలో జీవో నెంబర్ 3 అమలు చెయ్యాలి

◆ కల్లేరు గ్రామపంచాయతీ పీసా గ్రామసభలో గ్రామస్థులు తీర్మానం

**చింతూరు నవభూమి న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలం కల్లేరు గ్రామపంచాయతీ లో కల్లేరు గ్రామంలో డిఎడ్ , బిఈడి చేసిన ఆదివాసీ అభ్యర్థులు తమ గ్రామంలోని ప్రజలతో కలిసి డీఎస్సీ 20024 సంవత్సరం లో జి ఓ నెంబర్ 3 అమలు చేయకపోవడం వలన తమకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, రాజకీయ పార్టీలకు అతీతంగా తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఈ సమావేశంలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సోడే పొద్దయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన హక్కులను అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం ఐదో షెడ్యూల్ ప్రాంతాలలో ఆర్టికల్ 244 (1) ,పేరా 4 ప్రకారం ఉద్యోగ నియామకాలు శత శాతం ఆదివాసులకి ఇవ్వాలని ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ టిఏసి- ఏపీ తీర్మానం తేదీ: 18 -06-2020 ప్రకారం ప్రత్యేక ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేసి, ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. పీసా చట్టం, 1/70 చట్టం, అమాలు అవుతున్న ప్రాంతాలలో, జీవో నెంబర్ 3కి వ్యతిరేకంగా స్థానిక ఆదివాసులకు రావలసిన ఉద్యోగాలు, మైదాన ప్రాంత గిరిజనేరులకు షెడ్యూల్ ప్రాంతాలలో ఉద్యోగాలు ఎలా ఇస్తారని ? ప్రశ్నించారు. అలా చేస్తే ఆదివాసులు తమ పిల్లల కోసం గ్రామ స్థాయిలోనే ఉద్యమాన్ని ప్రారంభించి జీవో నంబర్ 3 అమలు చేసే వరకు గ్రామ గ్రామాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాని హెచ్చరించారు. అలానే అన్ని ఏజెన్సీ ప్రాంతాల మండలాల్లో పార్టీలకు అతీతంగా జీవో నెంబర్ 3 అమాలు చేయాలని గ్రామ సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడే మురళి మాట్లాడుతూ నవంబర్ 15న బిర్సా ముండా జయంతి సందర్భంగా తులసిపాక గ్రామంలో గూడూరు, కొత్తపల్లి ,మోతుగూడెం, చదలవాడ గ్రామపంచాయతీ ప్రజలు ,గ్రామ పెద్దలు ,పూజారులకు కోయ పూర్బమ్ మూడో సదస్సును ఈ సందర్భంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో ని గ్రామ పూజారులకు, పెద్దలకు గౌరవ వేతనం పదివేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోడియం





నారాయణ, కుంజా నారాయణ, సోడే రెడ్డి, బంధం రాజు, సోడే రాఘవయ్య, సోడే రాజు, సవలం కోటి, సోడే ప్రసాద్, సోడే మస్తాన్ పాల్గొన్నారు.

## అర్జీలన్ని సత్వరమే పరిష్కరించే విధంగా

# చర్యలు తీసుకోండి

◆ ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో 375 అర్జీలు

◆ అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఓ ఆనంద్

**నెల్లూరు,అక్టోబర్ 21,(నవభూమి)::** నెల్లూరు జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలన్ని సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలను నుండి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడానికి తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎక్కువ శాతం రెవెన్యూ,సర్వే, పంచాయతీ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఒకే అర్జీ పదేపదే నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పరిష్కరించడానికి సాధ్యమైనవన్నీ కూడా పరిష్కరించాలని పరిష్కరించలేని అంశాలకు ఎండార్స్మెంట్ ఇస్తూ అర్జీదారులకు రాతపూర్వకంగా తెలియజేయాలని ఆయన అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 375 అర్జీలు వివిధ సమస్యలపై వచ్చాయని కలెక్టర్ తెలియజేశారుఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్ ,జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ .లవన్న జిల్లా పరిషత్ సీఇఓ మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి,జిల్లా విద్యాశాఖఅధికారి పి రామారావు,డిఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజ కుమారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్య వాణి,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగేశ్వరరావు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.





## రోడ్ మీదకి గోవులు రాకుండా చర్యలు తీసుకోండి



**గుడివాడ పట్టణం అక్టోబర్ 21:** రోడ్ల మీదకు గోవుల్ని రాకుండా చర్యలు తీసుకోవాలని గుడివాడ పట్టణ మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేసిన గుడివాడ పట్టణ ఆర్.కే వారియర్స్.. ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గుడివాడ పట్నంలో ప్రధానమైన సమస్య గోవులు రోడ్ల మీదకు రావడంతో వాహనదారులు మరియు ప్రజలు ఇబ్బంది పడడంతో ఆ సమస్యను ఎన్నోసార్లు వినతి పత్రాలు ద్వారా పోరాటాల ద్వారా తెలియజేసిన ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమని, ప్రభుత్వాలు మారుతున్నాయి అధికారులు మారుతున్నారు తప్పితే.. గోవులు రోడ్లు మీదకు రాకుండా చర్యలు తీసుకోకపోవడం చాలా దౌర్భాగ్యం అని, దయచేసి గుడివాడ పట్టణ ప్రజల సమస్యని గుర్తించి యుద్ధ ప్రాతిపదికంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుని గోవుల్ని రోడ్లమీద రాకుండా కట్టడి చేయాలని కోరారు, అదేవిధంగా గో యజమానులకు మా ఆర్కే వారియర్స్ తరఫున రెండు చేతులుతో నమస్కరిస్తూ మిమ్మల్ని వేడుకుంటున్నము.. దయచేసి మీ గోవులను రోడ్లమీద వదల వద్దని రోడ్లమీద వదిలివేయడంతో రోడ్డు పక్కన ఉన్న చెత్త చెదారం ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలు తిని గోవులు అనారోగ్యం పాలవుతున్నాయని దయచేసి ఇలాంటి మళ్లీ పునరుత్వం కాకుండా చూడాలని కోరారు. సమస్యని చెప్పిన వెంటనే మున్సిపల్ కమిషనర్ గారు వెంటనే స్పందించి రెండు రోజుల్లో ఈ సమస్యని తీరుస్తావని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఆర్.కే వారియర్స్, మరియు భవిష్యత్తు భద్రత దళం సభ్యుడు మహమ్మద్ తాహిర్ భాష పాల్గొన్నారు

## రైలు కిందపడి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు మృతి



**కావలి, నెల్లూరు జిల్లా, సెప్టెంబర్ 21, నవభూమి :** కావలి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ట్రైన్ ఢీ కొట్టడంతో మృతి చెందారు. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని ట్రైన్ ఢీ కొనడంతో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఆమె వయస్సు సుమారు 40-45 సంవత్సరాల ఉండవచ్చని, ఎరుపు రంగు చీర, వైలెట్ కలర్ జాకెట్ ధరించి ఉన్నదని తెలిపారు.సదరు మహిళ వివరములు తెలిసిన వారు కావలి రైల్వే పోలీసులకు తెలపాలని కోరారు.

## నదిచాగిలో నేలకొరిగిన వరి పంటను పరిశీలించిన అధికారులు

**కౌతాళం, అక్టోబర్ 21(నవభూమి న్యూస్ ):** తుఫాన్ కారణంగా వీదురు గాలికి హాని జరిగిన పంటలను సోమవారం అధికారులు పరిశీలించారు. ఈ మేరకు మండలంలోని నదిచాగిలో దెబ్బతిన్న పంటలను తహసీల్దార్ మల్లికార్జున,మండల వ్యవసాయ అధికారి శేషాద్రి, విఆర్ఓ అయ్యప్ప పరిశీలించారు. నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరారు. స్పందించిన అధికారులు పంట నష్ట వివరాలను జిల్లా అధికారులకు నివేదించి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



### పత్రికా స్వేచ్ఛపై అక్రమ కేసులు పెట్టడం..

# ప్రజాస్వామ్య విరుద్ధం

- సాక్షి ఎడిటర్‌పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలని జిల్లా కలెక్టర్‌కు ఏపీయూడబ్ల్యూజే నాయకుల వినతి
- సాక్షి ఎడిటర్‌పై పెట్టిన అక్రమ కేసును వెనక్కి తీసుకోవాలి
- ఏపీయూడబ్ల్యూజే నెల్లూరు జిల్లా నాయకుల డిమాండ్



**నెల్లూరు,అక్టోబర్ 21,(నవభూమి)::** ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉండి పని చేస్తూ ఉన్న పత్రికలపై అక్రమ కేసులు బనాయించడం దేశానికి మంచిది కాదని,సాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని నెల్లూరు జిల్లా ఏపీడబ్ల్యుజే నాయకులు డిమాండ్ చేశారు.సాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆనంద్ కు నెల్లూరు జిల్లా ఏపీడబ్ల్యుజే నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా ఏపీడబ్ల్యుజే నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తల రాస్తే వాటిలో నిజం ఎంతో తెలుసుకోవాలే తప్ప అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు.సాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉన్నందువలనే అధికారాన్ని కోల్పోవడం జరిగిందని,ప్రస్తుత కూటమి ప్రభుత్వం గుర్తు చేసుకొని,మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించకుండా చూడాలన్నారు. సుప్రీంకోర్టుతో సహా వివిధ న్యాయస్థానాలు పత్రికేయులపై అక్రమ కేసులు బనాయించరాదని, ముటికాయలు వేసినప్పటికీ కూటమి ప్రభుత్వంలో ఎటువంటి మార్పు రాకపోవడం సరికాదన్నారు. అధికారాల్లో మార్పు వచ్చిన జర్నలిస్టులపై దాడుల కేసుల్లో ఎటువంటి మార్పు లేదన్నారు. జర్నలిస్టులు రాసే వార్తలు ప్రభుత్వాన్ని విమర్శించేలా ఉన్నాయననే కారణంతోనే క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదన్నారు.అధికారబలంతో మీడియా గొంతు నొక్కే ప్రయత్నాలు ఉంటే అటువంటి వాటిని ఆదిలోనే ఆపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు దయా సాగర్,జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు విజయవంతం చెయ్యండి

# ఎంపి హరీష్ మాధుర్

**అమలాపురం.. అక్టోబర్21.( నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మండలం. లక్కవరం గ్రామం లో యం జిగార్డెన్స్‌లో అడబాల యుగంధర్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు శిక్షణా కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, శాసన సభ్యులు దేవ వరప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గంటి లిహరీష్ మాధుర్‌లి మాట్లాడుతూ నా గెలుపులో కీలక పాత్ర పోషించిన టిడిపి నాయకులకు యన్ డి ఎ కూటమి సభ్యులందరికి ముందు గా పాదాభివందనం తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వంద రూపాయలు తో సభ్యత్వం ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని అన్నారు. సభ్యత్వాలు వల్ల కార్యకర్తలకు అనేక అవకాశాలు కల్పించడం జరిగిందని యాక్సిడెంట్ డెత్ అయితే అయిదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్, జనరల్ డెత్ కు 10 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన నాటి నుండి రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం విశేష కృషి చేస్తున్నారని గత ప్రభుత్వం రైల్వే లైన్ ను నిర్లక్ష్యం చేసిందని. హైవే రోడ్డు ను త్వరలో పూర్తి చేస్తాం అన్నారు. హైవే భాధితులను పూర్తిగా ఆదుకుంటాం. త్వరలో రాజోలు నియోజకవర్గం లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ని స్థాపించాలని ప్రయత్నం చేస్తున్నాం అని సభ్యత్వ కార్యక్రమాలు పూర్తి చేయాలని కార్యకర్తలను కోరారు. అనంతరం రాజోలు లిశాసన సభ్యులు దేవ వరప్రసాద్‌లి మాట్లాడుతూ నియోజకవర్గం లో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కూటమి బలంగా ఉంది, టిడిపి సభ్యత్వాలు నలభై వేలు చెయ్యాలి, తెలుగుదేశం పార్టీ నా గెలుపు కోసం

### శాసనసభ్యులు దేవవరప్రసాద్

విశేష కృషి చేసింది. నియోజకవర్గం సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని ప్రజలలో మనపై నమ్మకం ఉందని. నియోజకవర్గంలో అభివృద్ధికి అనేక సంస్థలు తీసుకురావటానికి కృషి చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో చిటికెల రామ్మోహన్ రావు, మంగెన భూదేవి,గుబ్బల శ్రీనివాస్, ముప్పర్తి నాని,రాపాక నవరత్నం, తాడి సత్యనారాయణ, వర్ధినీడి బాబ్జి, రుద్రరాజు వెంకటరామరాజు, సాయిబాబ రాజు చెల్లుబోయిన శ్రీనివాస్, గెడ్డం సింహ, చెల్లుబోయిన హెలీనా, మోకా పార్వతి, కోట పుష్పకుమారి, అడబాల సాయిబాబా, చెల్లింగి సత్యనారాయణ, కాకి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## టంగుటూరులో 90మందికి కంటి పరీక్షలు





**టంగుటూరు, సెప్టెంబర్ 21, నవభూమి :** రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ శాఖ మరియు శంకర కంటి ఆసుపత్రి గుంటూరు వారి సహకారంతో సోమవారం స్థానిక బ్రహ్మముగారి గుడి ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 90 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 51 మందికి శుక్లం ఆపరేషన్ అవసరం అని డాక్టర్ లు నిర్ధారించారు. వీరిని శంకర్ కంటి ఆసుపత్రి వారి వాహనంలో గుంటూరుకు తరలించినట్లు ఫౌండేషన్ వైస్ చైర్మన్ రావూరి తిరుమల రాధా కృష్ణ తెలిపారు. వారందరిని ఆపరేషన్ అనంతరం బుధవారం మధ్యాహ్నం తిరిగి అదే వాహనంలో టంగుటూరులో దించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గోపి సాయి కృష్ణ, బైసాని సుబ్బారావు, మౌలాలి తో పాటు డాక్టర్ లు రావూరి చంద్రశేఖర్, చేతన్, రవికాంత్, పారా మెడికల్ స్టాఫ్ పాల్గొన్నారు. శుక్లం ఆపరేషన్ అవసరం లేనివారికి మందులు పంపిణి చేశారు.

## ఒక గ్రామంలో ఒకే సచివాలయం ఉండాలలి: కోనసీమ సర్పంచులు కలెక్టర్ కు వినతి

**అమలాపురం. అక్టోబర్21(నవ.భూమి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర సర్పంచుల సమైక్య ఆదేశాల మేరకు అంబేద్కర్ కోనసీమ జిల్లాసర్పంచుల సమైక్య ఆధ్వర్యంలో. ఒకే గ్రామంలో ఒకే సచివాలయం ఉండాలని కొన్ని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు డిమాండ్ చేస్తూ గ్రామంలో ఒక సచివాలయం ఉండే విధంగా. ఉద్యోగులు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పనిచేయాలని. ఉద్యోగులకు జీతం ఇచ్చేది ఒకరు. వారిని పనులు చేయమని ఆదేశించేది మరొకరు. హాజరు చూసేది ఒకరు.. గ్రామంలో సచివాలయాలు ఎక్కువగా ఉండటంతో ఉద్యోగులు నియమకం వారికి పని లేకుండా పోయింది. దీంతో ఎవరి ఆదేశాలు పనిచేయాలన్న దానిపై ఉద్యోగులలో సందిగ్ధత నెలకొన్నదనీ. ఇదంతా రాజ్యాంగ విరుద్ధమని సర్పంచులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే తమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి. పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వై. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెలియజేయడం జరిగిందని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో కోనసీమ జిల్లా సర్పంచుల సమైక్య అధ్యక్షులు నాగబత్తుల శాంతకుమారి సుబ్బారావు. పి గన్నవరం నియోజకవర్గ సర్పంచుల సమైక్య అధ్యక్షులు అడబాల తాతకాపు. పెద్దిరెడ్డి రామచందర్రావు. కరాటం ప్రసన్న ప్రవీణ్. పెనుమాల సునీత ఏడుకొండలు. మామిడికుదురు మండలం సర్పంచులు సామా క్యా శాఖ అధ్యక్షురాలు జాలెం రమణకుమారి. జె సావిత్రి. గంగుమల్ల ఏసుబాబు. సలాది బుచ్చిరాజు. పందిరి విజయ శ్రీను. గుత్తుల చిరంజీవి. పాల్గొన్నారు.




## ఘనంగా పోలీస్ అమరవీరుల

# సంస్మరణ దినోత్సవం

- నేరాలను నియంత్రించడంలో,శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీస్ శాఖ విశేషంగా కృషి చేస్తుంది
- విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల :** పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సోమవారం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో,జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "స్మృతి పెరేడ్" ఘనంగా జరిగింది. పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల స్థూపం వద్ద ముఖ్య అతిధి బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి పుష్ప గుచ్చాలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్ పెరేడ్ కామెండర్ గా వ్యవహరిస్తూ ముఖ్య అతిదులకు గౌరవ వందనం సమర్పించి పోలీస్ వాయిద్యాలతో స్మృతి పేరేడ్ ను నిర్వహించినారు. అమరవీరుల వివరాలతో ఉన్న షహీద్ పుస్తక్ టోలిని ఆర్.ఎస్.ఐ ఎన్.గోపి ధీరే చల్ లో వచ్చి ముఖ్య అతిథికి అందించారు. జిల్లా ఎస్పీ, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డిఎస్పీ పి.జగదీష్ నాయక్, రేపల్లె డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు, ఏ.ఆర్ డిఎస్పీ ఎస్.చంద్రమోహన్ లు పోలీసు అమర వీరుల స్థూపం వద్దకు చేరుకుని అంకితభావంతో సేవలందిస్తూ ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగధనులందరికీ పుష్ప గుచ్చాలతో ఘన నివాళులు అర్పించారు. ధైర్య సహసాలతో ప్రజా సేవ చేస్తూ అసాంఘిక శక్తులతో పోరాడుతూనే అసువులు బాసిన పోలీస్ వీరులను స్మరించుకుంటూ అతిథులు, సభికులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు. షహీద్ పుస్తక్ టోలిలో వున్న అమర వీరుల యొక్క పేర్లను అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ చదివి వినిపించారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తముగా 214 మంది తమ ప్రాణాలను కోల్పోయారని వారిలో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మృతి చెందారని వారికి శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1959 అక్టోబరు 21న సీఆర్పీఫ్ చెందిన 21 మంది సభ్యుల బృందం భారత్–చైనా సరిహద్దుల్లోని అక్సాయ్ చిన్ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తుండగా చైనా బలగాలు భారత దేశంలోని సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో వారికి దీటుగా ఎదురొడ్డి పోరాడినారన్నారు. ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు వీరమరణం పొందినారు, వారి పోరాటపటిమను త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీ పోలీసుల అమర వీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. రాత్రి, పగలు, ఎండ, వాన తేడా లేకుండా 24/7 గంటలు చేసే ఉద్యోగం పోలీస్ ఉద్యోగమన్నారు. ఇతర ఉద్యోగాలతో పోలిస్తే పోలీసులు ఎక్కువగా కష్టపడతారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో, ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంలో, నేరాలను నియంత్రించడంలో, శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీస్ శాఖ విశేషంగా కృషి చేస్తుందన్నారు. గత నెలలో కృష్ణ నది వరద ఉధృతికి జిల్లాలోని లంక గ్రామాలు ముంపునకు గురైనప్పుడు ఎటువంటి ప్రాణనష్టం సంభవించకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో పోలీసులు విశేషంగా కృషిచేశారన్నారు. జిల్లా అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ మరికొంతమంది పోలీస్ సిబ్బంది ప్రజల రక్షణకై తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతూ వరద ముంపు గ్రామాలలో నాలుగు రోజుల పాటు ఉండి వరద ఉదృతి తగ్గిన తరువాత, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేదని నిర్ధారించుకున్న తరువాత అక్కడ నుండి వచ్చారన్నారు. బాపట్ల జిల్లాలోని సముద్రతీర ప్రాంతాలలో స్నానం చేస్తున్న యాత్రికులు అనేకసార్లు అలలతాకిడికి ప్రమాదాలకు గురయ్యారన్నారు. వారిని అక్కడ విధులలో ఉన్న పోలీస్ సిబ్బంది తమ ప్రాణాలు సైతం లెక్కచెయ్యకుండా సముద్రంలోకి వెళ్ళి యాత్రికుల ప్రాణాలు కాపాడిన ఘటనలు ఎన్నోవున్నాయన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడటానికి పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నార న్నారు. ఎలాంటి వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ హెూంగార్డ్ స్థాయి నుండి ప్రతి ఒక్కరు విధి నిర్వహణలో లోపం లేకుండా, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, త్యాగాలకైనా సిద్ధంగా ఉంటున్నారన్నారు. వివిధ పండుగలను ప్రజలందరూ కుటుంబంతో కలిసి ఉత్సాహంగా జరుపుకుంటుంటే పోలీస్ మాత్రం పండుగలను జరుపుకునే ప్రజలకు రక్షణగా విధులు నిర్వహిస్తుంటాయన్నారు. శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీస్ చేస్తున్న కృషిని, వారి త్యాగాలను, విధులను ప్రజలకు తెలిపేందుకు జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించ నున్నామన్నారు. సెమినార్ లు, పోలీస్ లలో ఐక్యత భావం వర్ధిల్లేలా పోలీస్ లతో సమైక్యతా పరుగు, పోలీసులు ఉపయోగించే ఆయుధాలు వాటి యొక్క ఉపయోగాలను గురించి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామన్నారు. బ్లడ్ బ్యాంకు కేంద్రాలకు రక్తాన్ని దానం చేసేందుకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి బహుమతులు అందించనున్నామన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ సమాజంలో ఉన్న ఒడిదుడుకులను తట్టుకుంటూ, అసమాన్య పరిస్థితులను సరి చేసే వ్యవస్థ పోలీస్ వ్యవస్థని, భారత దేశంలో ఎక్కడ అవాంఛనీయ కార్యకలాపాలు జరగకుండా ప్రముఖ పాత్రపోషిస్తున్న పోలీసులు ప్రజల ప్రాణాలను రక్షించడంలో తమ ప్రాణాలు సైతం త్యాగం చెయ్యడానికి వెనకాడబోరన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. ఎంతో అంకితభావంతో పనిచేసే పోలీసులు బాపట్ల జిల్లాలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లమోటు లో రెవిడిచర్ల అనే పంచాయితిలో 2001 లో ఎన్నికల బందోబస్తు కోసం వెళ్లి తిరిగివస్తూ నక్సల్స్ దాడిలో అశువులుబాసిన కానిస్టేబుళ్లు వై.మస్తాన్ బాబు, ఐ.వెంకటేశ్వర్లు, 2003లో దాచేపల్లి లో జరిగిన నక్సలైట్ల క్లేమోర్ మైన్ పేల్చిన ఘటనలో అశువులుబాసిన కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావు, చెరుకుపల్లి స్టేషన్ పై నక్సల్స్ దాడి చేసిన ఘటనలో అశువులు బాసిన కానిస్టేబుల్ డి.దేవదానం గార్ల కుటుంబ సభ్యులతో మాట్లాడి, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎల్లపుడు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం ఎస్పీ, బాపట్ల శాసన సభ్యులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలిలో పోలీసులతో పాటు విద్యార్థిని,విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొన్నారు. అమరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేసుకుంటూ బాపట్లపట్టణ పోలీస్‌స్టేషన్ నుండి భావనారాయణ స్వామి గుడి మీదుగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్ళి మానవహారంగా ఏర్పడి "అమరవీరులకు జోహార్లు" అంటూ నినాదాలు చేసినారు. అక్కడ నుండి గడియార స్థంభం సెంటర్, పాతబస్టాండ్ మీదుగా స్టేషన్ కు చేరుకొని ర్యాలీని ముగించారు.



## శ్యామల నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు

### పల్లం సరోజిని తెలుగుదేశం మహిళా ప్రధాన కార్యదర్శి



**బాపట్ల జిల్లా:** ఈరోజు బాపట్లలో జరిగిన వైఎస్ఆర్సీపీ నాయకుడు మెరుగు నాగార్జున వైఎస్ఆర్సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకరంలో యాంకర్ శ్యామల రెచ్చిపోతూ సినిమా డైలాగులు చేస్తూ మరొకరు మేము సింహాలమని ఇంకొకరు రాబోయే ఎలెక్షన్స్లో మేము కొట్టే దెబ్బకు సిటి స్కాన్ లో కూడా కనపడరని, అహంకారపు మాటలతో ప్రగల్భాలు పలుగుతూ రెచ్చిపోయాయి మాట్లాడటం జరిగింది, బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గతంలో ఇలానే వ్యవహరించి మీకు ప్రతిపక్ష హోదా కూడా రాలేదు అన్న విషయం మర్చిపోకూడదు అన్నారు. ఎవరు ఏమి చేశారు అభివృద్ధి అనేది ప్రజలు ఆలోచించి ఒక తీర్పు ఇచ్చారు ఎవరు అభివృద్ధి చేయగలరు కూడా ప్రజలకు తెలుసు.ఇంకా మారకపోతే ఎలాగా ,కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే రాజధాని అభివృద్ధి, పరిశ్రమలు తెప్పించటం, కేంద్రం నుండి నిధులు రాబట్టటం, రహదారుల అభివృద్ధి, పెన్షన్ పెంపు, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ , కానిస్టేబుల్ భర్తీ విషయంలో కోర్టు సమస్యల క్లియర్ చేయటం, ఉద్యోగస్తులకు జీతాలు సకాలంలో ఇవ్వటం, ఇవి ఏమి కనబడలేదేమో మీ కళ్ళకి, ఐదు సంవత్సరాలలో మాకూటమి ప్రభుత్వం తప్పకుండా ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని దీపావళికి సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తామని త్వరలోనే తల్లికి వందనం అమలు చేస్తామని బాపట్ల పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ తెలిపారు.

## సచివాలయ సిబ్బంది, కార్యదర్శులతో సమీక్ష

### నిర్వహించిన ఎంపిడిఓ కె.అప్పారావు



**మాడుగుల అక్టోబర్ నవభూమి** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కె.అప్పారావు ఆధ్వర్యంలో విధి విధానాలపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ వెంకట రాజారాం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల కు డి డి ఓ అధికారాలు ఇచ్చినందున గతం లో పని చేసిన పంచాయితీ ల్లో ఏమైనా లాంఛనాలు మిగిలిపోతే అవి పూర్తి చేసుకోవాలని సూచించారు.అలాగే ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న చోట సిబ్బంది జీత బత్యాలకు బిల్లులు సమర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శులు , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ గ్రామ సభలు.. తాసిల్దార్ సుబ్బారెడ్డి



**కొరిసపాడు, అక్టోబర్ 21 ( నవభూమి )** కొరిశపాడు మండల పరిధిలో రిసర్వే పూర్తి అయిన గ్రామాలలో రేపటి నుంచి రెవెన్యూ గ్రామ సభలు జరుగుతాయని తాసిల్దార్ జీ.వి సుబ్బారెడ్డి సోమవారం తెలియజేశారు. గ్రామాలలో రిసర్వే లో సమస్యలు ఉన్న రైతుల కోసం జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాల మేరకు రెవిన్యూ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ సుబ్బారెడ్డి సూచించారు. 22వ తేదీన గుడిపాడు, 24 న ప్రాసంగలపాడు, 26 న రాచపూడి,29 న సోమవరప్పాడు,1 న తేదీ అనమనుమూరు, 2 న కొరిశపాడు గ్రామాలలో రెవెన్యూ గ్రామసభలు జరుగుతాయని ఆయన వివరించారు.

### ఉరక గెడ్డ పునరావాస బాదితులకు ఆర్ ఆర్ ప్యాకేజీని

# వెంటనే అమలు చేయాలి:సిపిఎం





**మాడుగుల అక్టోబర్ నవ భూమి** మండలం లోని శంకరం పంచాయతీ ఉరక గెడ్డ ప్రాజెక్టు నిర్వాసితులకు వెంటనే ఆర్ ఆర్ ప్యాకేజీ ద్వారా పరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మండల నాయకులు కె.భవాని డిమాండ్ చేసారు.సోమవారం స్థానిక గిరిజనులుతో కలిసి ఉరకగెడ్డ ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ రిజర్వేయరు నిర్మాణం జరిగినప్పుడు బోడ్డ రేవు , చిన బోడ్డరేవు 56 గిరిజన కుటుంబాలకు చెందిన వారికి ప్రాజెక్టులో ముంపుకు గురైన వారికి ఆర్ ఆర్ ప్యాకేజీ అమలు కోసం ప్రభుత్వం 8/4/2005 న జివో నెంబరు 68 ని విడుదల చేయడం జరిగిందన్నారు.దీని ప్రకారం పునరావాస బాదిత కుటుంబానికి ఒక్కరికి ఇల్లు స్తలం తో పాటు, 56 కుటుంబాల కు అన్ని రకాల రాయితీలు కలుపు కొని ఆర్ ఆర్ ప్యాకేజి ప్రకారం మొత్తం కుటుంబాలకు 5 కోట్లు రూపాయలు వరకు మంజూరు చేస్తామని జివో లో పేర్కొన్నారని తెలిపారు.కాని కేవలం ఇంటి స్థలం ఇందిరమ్మ స్కీమ్ ఇల్లు మంజూరు చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. గిరిజన పునరావాస బాధితులకు నష్టం పరిహారం ఇవ్వకుండా మోసం చేసీ అదికారులు బారి కుంభకోణానికి పాల్పడినట్లు అర్ధమోతుందని తెలిపారు.దీనిపై సమగ్ర మైన విచారణ జరిపి పునరావాస బాధితులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు.ఇప్పటికే స్తానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి దృష్టికి గిరిజనులు ఈ సమస్యను తీసుకు వెళ్ళారని తెలిపారు.దీనిపై జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అదికారులు వెంటనే స్పందించాలని గిరిజనులకు నష్టపరిహారం అందించే వరకు దశలవారీగా అందోన చేస్తామని తెలిపారు.అప్పటికి ప్రభుత్వం స్పందించక పోతే గిరిజనులు తరుపున న్యాయ స్థానాన్ని అశ్రయిస్తామని తెలిపారు. రిజర్వేయరు నిర్మాణం పూర్తి చేసుకోని ఎత్తి పోతల పథకం ద్వారా వేలాది ఎకరాలకు సాగునీటిని ఉపయోగించుకుంటూ అమాయక గిజనులను మోసం చేసారని వారు అగ్రహం వ్యక్తం చేశారు.ఆర్ ఆర్ ప్యాకేజీ ద్వారా గిరిజనులకు అందవలసిన అన్నిరకాల పరిహారాలు గౌరవ ప్రదంగా చెల్లించకుంటే ప్రభుత్వ అదికారులు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్తానిక గిరిజనులు మువ్వల జానీ బుసరి మల్లుదోర తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకొని పార్కు స్థలాన్ని కాపాడండి

- కమిషనర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ.. దౌర్జన్యంగా అక్రమ నిర్మాణం చేపడుతున్నారు
- అక్రమనిర్మాణంపై కార్పొరేషన్ అధికారులు చర్యలుచేపట్టకపోతే పోరాటం చేసి పార్క్ స్థలాన్ని కాపాడుతాం
- వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు,అక్టోబర్ 21, (నవభూమి)::** నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని 13వ డివిజన్ పరిధిలో హెచ్ పి గౌడ్ దగ్గర నాలుగు పార్కుల సెంటర్ వద్ద ప్రజలకు ఉపయోగపడే పార్క్ ముందు అడ్డంగా చేపడుతున్న అక్రమ నిర్మాణంపై వెంటనే కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకొని,అక్రమ నిర్మాణ పనులను అరికట్టి, పార్కు స్థలాన్ని సంరక్షించే విధంగా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని,లేని పక్షంలో పోరాటం చేస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు.నెల్లూరు నగర నియోజకవర్గంలోని 13వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ నాయకులు చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,13వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున,నగర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నెల్లూరు నగర కమిషనర్ సూర్యతేజకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నెల్లూరులో ప్రజలకు ఉపయోగపడే స్థలాల ముందు అక్రమ నిర్మాణాలకు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్పడుతున్నారని ఆరోపించారు ప్రజలకు ఆహ్లాదం పంచే పార్కు దగ్గర అర్ధరాత్రి సమయంలో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణం చేపట్టి.. పార్కు స్థలాలను ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.ఈ విషయంపై నిన్నటి రోజున కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని,కమిషనర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ 13వ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణం జరుగుతున్నా కానీ కార్పొరేషన్ అధికారులు స్పందించకపోవడం దారుణం అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ ప్రజలకు ఇంత వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు.నెల్లూరు నగరానికి మంత్రి నారాయణ ఇచ్చిన హామీలు కూడా పక్కన పెట్టేసారని విమర్శించారు.కార్పొరేషన్ అధికారులు స్పందించి.. అక్రమ నిర్మాణాన్ని ఆపి.. పార్కు స్థలాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నీలి రఘువరావు, వైసిపి నాయకులు నేతాజీ సుబ్బారెడ్డి,అబ్దుల్ మస్తాన్,మా భాష,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆటో డ్రైవర్లకు ఐడి కార్డులు అందజేత..ఎస్సై ఖాదర్ బాషా



**అద్దంకి, అక్టోబర్ 21 ( నవభూమి )** అద్దంకి పట్టణంలో నేస్తమా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు సోమవారం ఐడి కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు ఖాదర్ బాషా, ప్రమీల లు పాల్గొని వారికి పిసి నెంబర్లు, ఐడి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఖాదర్ బాషా మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు డ్యూటీ సమయంలో తప్పనిసరిగా ఐడి కార్డులను ధరించాలని అన్నారు. అలాగే నిబంధనలు పాటించి తగినంత వరకు మాత్రమే ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్ బుల్లయ్య, నాగేశ్వరరావు, సెక్రెటరీ చందు, కోశాధికారి ఏసుదాసు, సలహాదారుడు శ్యాము, ఆర్గనైజర్ ఆవుల రమణయ్య, ట్రెజరీ సులోమాను, శీను, కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు, ఈసీ నెంబర్లు మార్కు, ప్రభువు, కిరణ్ పాల్గొన్నారు.

## 23న సర్వసభ్య సమావేశం.. ఎంపీడీవో స్వరూప



**పంగులూరు, అక్టోబర్ 21 ( నవభూమి )** పంగులూరు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 23 వ తేదీన మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ తేళ్ల నాగమ్మ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో స్వరూప రాణి సోమవారం తెలియజేశారు. ఈ సమావేశంలో ఆయా శాఖలపై సమీక్ష జరుగుతుందని ఆమె చెప్పారు. అధికారులందరూ పూర్తి సమగ్ర నివేదికతో హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, జడ్పిటిసి, సర్పంచులు హాజరుకావాలని కోరారు.

## బంగారం అపహరణపై కేసు నమోదు..ఎస్సై ఖాదర్ బాషా



**అద్దంకి, అక్టోబర్ 21 ( నవభూమి )** అద్దంకి పట్టణంలోని లక్ష్మీనారాయణ జ్యువెలరీ షాప్ నందు బంగారం కొని దానిని బ్యాగ్ లో ఉంచుకొని బస్సు ఎక్కి చూసుకొనగా బ్యాగ్ కత్తిరించి ఉందని, దానిలో ఉన్న బంగారం చోరీకి గురైనట్లు మద్దిపాడుకు చెందిన దయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఖాదర్ భాషా తెలియజేశారు. బస్టాండ్ చుట్టూ వెతికిన ఎలాంటి ప్రయోజనం లేదని ఆమె ఫిర్యాదుల పేర్కొన్నట్లు చెప్పారు. సదరు బంగారం విలువ 1,20,000 ఉంటుందని బాధితురాలు చెప్పినట్లు ఎస్సై ఖాదర్ భాషా తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## ఇది వెలుగు కార్యాలయమే



**కొరిశపాడు, అక్టోబర్ 21 ( నవభూమి )** కొరిశపాడు మండలంలోని వెలుగు కార్యాలయం లో కంప్యూటర్ విభాగం నందు బండలు పూర్తిగా కింగిపోయి పగిలిపోవటంతో మట్టి బయటపడింది. దీంతో విషపురుగులు చేరడంతో కార్యాలయంలో పనిచేసే అధికారులతో పాటు డ్వాక్రా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడు ఎటు నుంచి ఏ విషయ సర్పాలు వస్తాయో తెలియక వారు భయపడుతూ విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కార్యాలయం మరమ్మత్తులకు చొరవ చూపాలని కార్యాలయానికి వచ్చే పలువురు డ్వాక్రా మహిళలు కోరుచున్నారు.

### ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి

# పట్టుదలతో పనిచేస్తున్నా

- ◆ గడిచిన ఐదేళ్లలో ఆత్మకూరులో అభివృద్ధి ఊసే లేదు
- ◆ ప్రత్యేక కార్యాచరణతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- ◆ ఆత్మకూరు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి
- ◆ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**నెల్లూరు,అక్టోబర్ 21,(నవభూమి)::**ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టుదలతో పనిచేస్తున్నానని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నాయకులతో మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత ప్రభుత్వం చేసిందేమి లేదని, మళ్లీ ఆత్మకూరు అభివృద్ధిని పట్టాలెక్కించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి అన్నారు.ఆత్మకూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు స్థానిక నాయకులు,ప్రజలు భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై యాక్షన్ ప్లాన్ తయారుచేస్తున్నామని పేర్కొన్న మంత్రి, ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని చెప్పారు. పట్టణంలో ఎల్ఈడి లైట్లు, అన్నివార్డుల్లో సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, ప్రాధాన్యతక్రమంలో పనులు చేపడ్తామన్నారు.9 కోట్లతో తాగునీటి స్కీంను పనులు చేపట్టామని,దీంతో ఆత్మకూరు ప్రజల దాహార్తి శాశ్వతంగా తీరనుందన్నారు.ఆత్మకూరు సమీపంలోని టిడ్కో ఇళ్లల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు పట్టణంలో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, అన్ని వార్డుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేస్తానని, ఎవరైనా పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చూపితే వెంటనే సస్పెండ్ చేస్తామన్నారు. త్వరలో ఆత్మకూరులో బీసీ బాలికల రెసిడెన్షియల్ కళాశాలను, ఆర్ అండ్ బి అతిథిగృహాలను ఆయాశాఖ మంత్రులతో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. తహశీల్దారు కార్యాలయం కూడా పూర్తికావచ్చిందన్న మంత్రి,త్వరలోనే నూతన షాదీ మంజిల్ నిర్మాణానికి చర్యలు చేపడ్తామన్నారు.పట్టణంలోని అన్ని రోడ్లను ఆధునీకరిస్తామన్నారు.పార్కుల అభివృద్ధి, ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు చేపడ్తామన్నారు. ఆత్మకూరు పట్టణంలో చేపట్టనున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక నాయకులందరూ భాగస్వామ్యమై తమ వంతు సహకారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, సభ్యత్వ నమోదు పరిశీలకులు కార్తీక్, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు, మెట్టుకూరు ధనుంజయరెడ్డి,ఆత్మకూరు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## పెరటి తోటలతో ఆరోగ్యానికి మేలు.. సిడిపిఓ కృష్ణకుమారి

**కొరిశపాడు, అక్టోబర్ 21 ( నవభూమి )** కొరిశపాడు గ్రామంలో సోమవారం అంగన్వాడి సిడిపిఓ కృష్ణకుమారి ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీ నందు పెరటి తోటలు పెంపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెరటి మొక్కలు సాగువలన కలిగే ఉపయోగాలు గురించి ఆమె మహిళలకు వివరించారు. పెరటి తోటలో పెంచిన కూరగాయలు, ఆకుకూరలు తినడం వలన ఆరోగ్యంగా ఉంటామని సిడిపిఓ కృష్ణకుమారి తెలియజేశారు. దీనివలన కుటుంబ ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ఆమె చెప్పారు. రసాయనాలు లేని పెరటి తోటల వలన వ్యాధుల నుంచి బయటపడతామని సిడిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఇందిరా, అంగనవాడి కార్యకర్త, ఆయా, పలువురు మహిళలు పాల్గొన్నారు.




## శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పరామర్శించిన కరణం వెంకటేష్



**వేటపాలెం,అక్టోబర్ 21 (నవభూమి)** వేటపాలెం మండలంలోని పాపాయిపాలెం వైసీపీ నాయకులు పులి శ్రీనివాసరావు ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన నేపథ్యంలో సోమవారం నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త కరణం వెంకటేష్ వారి ఇంటికి వెళ్లి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడవద్దని, అండగా ఉంటానని వెంకటేష్ వారికి భరోసా ఇచ్చారు. కారకులు ఎవరైనా వారిని చట్టరీత్యా వదిలే పనేలేదని ఆయన తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు తో కలిసి మృతి చెందిన ప్రదేశాన్ని వెంకటేష్ పరిశీలించారు.

## ఘనంగా అద్దంకమ్మ అమ్మవారి 14వ వార్షికోత్సవం









**బాపట్ల-నవభూమి:** బాపట్ల జిల్లా పాత చీరాల గ్రామంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ అద్దంకమ్మ అమ్మవారి 14 వా వార్షికోత్సవ సందర్భంగా దేవు వంశస్థులు 4 రోజుల పాటు నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు సోమవారంతో ముగిసాయి. శనివారం నాడు దేవస్థానం నందు చీరాల డి.ఎస్.పి జగదీష్ నాయక్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆదివారం ఉదయం ఇంటింటా పొంగళ్ళు ఊరంతా పొంగళ్ళు కార్యక్రమం జరిగింది. అనంతరం ఆదివారం రాత్రి పాత చీరాల గ్రామంలో అమ్మవారి ఊరేగింపు నిర్వహించడం జరిగింది. 4 రోజులపాటు భక్తి శ్రద్దలతో నిర్వహించిన పూజా కార్యక్రమాలు ఈ రోజుతో ముగిసాయి.

## స్మశాన వాటికకు రోడ్డు ఇవ్వాలని వినతి

**భువనగిరి-నవభూమి :** రాయగిరి రెవెన్యూ పరిధిలో ఉన్న లేఅవుట్ నుంచి ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ దేవాలయం, ముదిరాజుల స్మశాన వాటికకు దారి వివ్వాలని భువనగిరి పురపాలక పరిధిలోని ముదిరాజ్ సంఘం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.సర్కారు ఫీజులు చెల్లించాలి విద్యార్థులు చదువుకోవడానికి సర్కార్ ఫీజులు చెల్లించకపోతే చదువులు కొనసాగేదేలా అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్అన్నారు. కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలన్నారు.

## 30 మంది అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

### నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ అన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య

**పెన్‌పహాడ్ అక్టోబర్20 నవభూమి :** పెన్ పహాడ్ మండల పరిధిలోని నాగులపాటి అన్నారం బ్రిడ్జి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య గారి పుట్టినరోజు సందర్భంగా మీసాల లింగయ్య వారి ధర్మపత్ని మీసాల కలమ్మ గార్లు అన్నారం గ్రామంలోని శ్రీ శ్రీ కనకదుర్గమ్మ ఆంజనేయ స్వామి దేవాలయంలో 30 అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందుకు అయ్యప్ప స్వాములు మీసాల లింగయ్య గారికి అయ్యప్ప స్వామి సన్నిధానం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలి

### సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి సెక్రటరీ కాసం వెంకటేశ్వర్లు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 21 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం మండలంలోని అంతమ్మ గూడెం గ్రామంలో నిర్వహించిన బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రవేశపెట్టిన పథకాలతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటిందని తెలిపారు. ఇదేవిధంగా కార్యకర్తలంతా కేంద్ర ప్రభుత్వ

# అస్థిత్వ వేదనా భరితం 'ఖుర్బానీ'

- ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె. శ్రీనివాస్
- సయ్యద్ గఫార్ రచించిన ఖుర్బానీ కథల సంపుటి ఆవిష్కరణ
- రవీంద్రభారతి మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాహితీకార్యక్రమం
- తాడి ప్రకాశ్ అధ్యక్షన జరిగిన సభకు ప్రముఖులు హాజరు

**రవీంద్రభారతి-నవభూమిప్రతినిధి:** కవి,రచయిత, నటుడు,దర్శకుడు సయ్యద్ గఫార్ రచించిన ఖుర్బానీ కథల సంపుటి ముస్లిం అస్థిత్వ వేదనలకు అద్దం పట్టిందని ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె. శ్రీనివాస్ పేర్కొన్నారు. రవీంద్రభారతి మినీ కాన్ఫరెన్స్ హాల్లో సయ్యద్ గఫార్ రచించిన కథల సంపుటి 'ఖుర్బానీ'ని ఆవిష్కరించిన కె శ్రీనివాస్ అనంతరం ప్రసంగిస్తూ ముస్లింలు తమ వ్యథలను తామే రాసుకుంటుండటం వల్ల వాళ్ల జీవితాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ముస్లిం జీవితాలను తన కోణం నుంచి చూసిన తీరు అద్భుతమన్నారు.సభకు అధ్యక్షత వహించిన తాడి ప్రకాశ్ మాట్లాడుతూ కథలను అద్భుతంగా మలిచే కనికట్టు గఫార్‌కు ఉందన్నారు. ప్రముఖ చరిత్ర కారుడు,కవి డా.రామోజు హరగోపాల్ మాట్లాడుతూ ఖుర్బానీ కథలు గుడ్ ఫీల్ కలిగించాయన్నారు. యథార్థ పాత్రల ముందు కూర్చొని రచయిత వాళ్ల అంతరంగాన్ని ఆవిష్కరించినట్లుగా ఉందన్నారు. కవియిత్రి జూపాక సుభద్ర కథలను సమీక్షిస్తూ 13 కథలు నిజజీవితాన్ని ఆవిష్కరించాయన్నారు. హంస కథలో చెత్తను ఏరుకునే అమ్మాయి చదువు పట్ల పడే తాపత్రయం కన్నీళ్లు తెప్పిస్తాయన్నారు. వేధనాభరితంగా, హృద్యంగా రచయిత పాత్రలను చిత్రీకరించారన్నారు. కవి,రచయిత కృపాకర్ మాదిగ మాట్లాడుతూ అస్థిత్వ కథలు మరెన్నో రావాలన్నారు. అనేక అణచివేతల మధ్య ముస్లింలు ఇప్పుడు చక్కని రచనలు చేస్తున్నారన్నారు. కేంద్ర పురస్కార గ్రహీత సినీ గేయ రచయిత అశోక్ తేజ మాట్లాడుతూ గఫార్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ ముల్కనూరు గ్రంథాలయం ఐదు సార్లు నిర్వహించిన కథల పోటీల్లో ఐదుసార్లు బహుమతిని సయ్యద్ గఫార్ గెల్చుకున్నాడని చెబుతూ ముల్కనూరు గ్రంథాలయ స్థాపన గురించి వివరించారు. అలాగే మట్టి ముద్రణ తరఫున మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు మాట్లాడుతూ తన తండ్రి ఆశయం మేరకు పుస్తకాల ప్రచురణ ప్రారంభించానని, కొందరి రచనలను అనుకున్న ప్రకారం పూర్తి చేయలేకపోయానని, మరిన్ని పుస్తకాలు వెలుగులోకి తీసుకువస్తానని పేర్కొన్నారు. ప్రజా యుద్ధ నౌక దివంగత గద్దర్ కుమార్తె వెన్నెల మాట్లాడుతూ తన తండ్రి గద్దర్‌కు పుస్తకాలంటే విపరీతమైన ప్రీతి అన్నారు. పుస్తకాల కోసమే తాను నిర్వహిస్తున్న స్కూల్లో పెద్ద గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశానన్నారు. సాహితీ విమర్శకుడు జిలకర శ్రీనివాస్ ముస్లిం అస్థిత్వ కథలకు ఖుర్బానీ వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి షెహనాజ్ (అనంతపురం),విముక్తికోసం సినిమా దర్శకులు ఉదయ్‌కుమార్,ప్రముఖ రచయిత చంద్రశేఖర ఆజాద్ తదితరులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. తొలుత షేక్ బాబా ఆలపించిన గానం అందర్నీ ఆకట్టుకుంది. కథా రచయిత గఫార్ సభకు విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా నవభూమి తెలుగు దినపత్రిక సంపాదకులు అజీద్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. మూడున్నర గంటల సేపు సాగిన ఈ సాహితీ కార్యక్రమానికి వచ్చిన సాహితీ ప్రియులు చివరిదాకా ఉండటం విశేషం.



# మత్తు పదార్థాల వినియోగానికి యువత దూరంగా ఉండాలి

### యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎస్ఐ భాస్కర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 21 :** పురపాలక కేంద్రంలో సోమవారం కమ్యూనిటీ పోలీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం, సైబర్ మోసాలు, 100 యువతకు ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మత్తు పదార్థాలకు బానిసై జీవితం కోల్పోతున్నారని దానికి సంబంధించిన వినియోగం వ్యతిరేకించి అమ్మే వారిపై వినియోగించే వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే చేస్తేవారిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంటామని ఆయన తెలిపారు. ఆన్లైన్ పేరట బెట్టింగ్ లు, అపరిచిత కాల్స్ పై అవగాహన ఉండటం ద్వారా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఆ త్యవసపరిస్థితుల్ల 100 ఫోన్ వినియోగించుకోవాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలోసిబ్బంది వెంకటేష్, శ్రీనివాస్, రాజశేఖర్, శేఖర్,జగన్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.